భీమిలి ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి హ్యాట్రిక్ ఖాయం

- మేయర్ గొలగాని హరివెంకటకుమారి
- జ్యూట్‌మిల్లు ప్రదేశంలో లాజిస్టిక్ సంస్థతో ఉపాధి కల్పిస్తా
- ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు
- కార్మిక సంఘాలను అవమానించిన చంద్రబాబు, గంటా శ్రీనివాసరావు
- రూ.36 కోట్లు కార్మికులకు ఇప్పించిన ఘనత ఎమ్మెల్యే ముత్తంశెట్టిదే
- ఐక్య కార్మిక సంఘాల నాయకులు అల్లు బాబూరావు, జీరు వెంకటరెడ్డి


కొండపేటలో కరపత్రం అందిస్తున్న మేయర్ హరి వెంకట కుమారి, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


ప్రచారంలో మేయర్ హరి వెంకట కుమారి, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

తగరపువలస : మే 13న జరగనున్న ఎన్నికల్లో భీమిలి ఎమ్మెల్యేగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని జీవీఎంసీ మేయర్ గొలగాని హరి వెంకటకుమారి అన్నారు. మంగళవారం సాయంత్రం భీమిలి జోన్ ఒకటో వార్డు బంగ్లామెట్ట, కొండపేట, చిట్టివలస కార్మికవాడలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాల సాక్షిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోమారు ముఖ్యమంత్రి కానున్నారన్నారు. పేదవాడు గెలవాలంటే ఓటర్లంతా రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావుతోపాటు ఎంపీగా బొత్స ఝాన్సీ లక్ష్మిని గెలిపించాలని కోరారు. మొదటిసారిగా గంటా శ్రీనివాసరావు భీమిలిలో ఓటమి చెందబోతున్నారన్నారు. సీఎం వైఎస్ జగన్ చలవతో భీమిలి, విశాఖ, ఉత్తరాంధ్రకు మంచి రోజులు రాబోతున్నాయని పేర్కొన్నారు.

కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు

ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ మూడు గ్రామాల పరిధిలో తాను ఆరేడుసార్లు తిరిగి ప్రజల యోగక్షేమాలు తెలుసుకున్నానన్నారు. కోట్లాది రూపాయల విలువైన అభివృద్ధి పనులు చేపట్టానని, వేల కోట్ల రూపాయల విలువ చేసే సంక్షేమ పథకాలు నియోజకవర్గంలోని లబ్ధిదారులకు నేరుగా అందించామన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ఆర్టీసీ కాంప్లెక్స్, కొండపేటలో కల్యాణ మండపం, బీటీ రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. బంగ్లామెట్టపై ఉన్న ఆర్ అండ్ బీ బంగ్లా ప్రదేశంలో కల్యాణమండపం నిర్మిస్తామని తెలిపారు. మేయర్ గొలగాని హరివెంకటకుమారి సాయంతో జ్యూట్‌మిల్లు ప్రదేశంలో లాజిస్టిక్ సంస్థ ఏర్పాటు చేసి స్థానికులకు ఉపాధి కల్పిస్తామన్నారు. భీమిలి జోన్‌లో తాగునీరు, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, తదితర అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్న సీఎం జగన్ మరోసారి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. టీడీపీ, కాంగ్రెస్ హయాంలో ఊళ్లకు దూరంగా ఎన్టీఆర్, ఇందిరమ్మ కాలనీలు నిర్మిస్తే సీఎం జగనన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఒకేచోట జగనన్న కాలనీలు నిర్మించారని కొనియాడారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, చిత్రంలో మేయర్ హరి వెంకట కుమారి, తదితరులు

చంద్రబాబు, గంటాపై నిప్పులు

2009లో చిట్టివలస జ్యూట్‌మిల్లు లాకౌట్‌కు గురికాగా టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు, గంటా శ్రీనివాసరావు దగ్గరకు కార్మిక సంఘాల నాయకులు వెళ్తే ఘోరంగా అవమానించారని ఐక్య కార్మిక సంఘాల నాయకులు అల్లు బాబూరావు, జీరు వెంకటరెడ్డి నిప్పులు చెరిగారు. చిట్టివలస బంతాట మైదానంలోనే తమను బంధించి భయాందోళనలకు గురి చేశారన్నారు. కార్మికులను మనుషులుగా గుర్తించి, ఆదరించి మిల్లు యాజమాన్యం నుంచి రూ.36 కోట్లు ఇప్పించిన ఘనత ముత్తంశెట్టి శ్రీనివాసరావుకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, పీఏసీఎస్ అధ్యక్షుడు అక్కరమాని రామునాయుడు, వైఎస్సార్ సీపీ వార్డు అధ్యక్షుడు జగుపల్లి ప్రసాద్, ఉప్పాడ నాగేశ్వరరావు, కొప్పల రమేష్, జీవీ రమణ, మైలపల్లి షణ్ముఖరావు, డబ్బీరు ప్రశాంతి, చింతగుంట శివ, వెంపాడ వెంకటరమణ, చిప్పాడ వెంకటేష్, తమ్మిన అశోక్, సిమ్మల ప్రసన్న, కుంచా శివరామకృష్ణ, పందిరి విజయ్, తమ్మిన కూర్మారావు, చిల్ల బాబయ్యరెడ్డి, గంద్రేటి ఈశ్వరరావు, చిల్లా ప్రమీల, పాలె రవి, చిల్ల సూర్యనారాయణరెడ్డి, జీరు పద్మ, రెయ్యి రామకృష్ణ, వంశీరెడ్డి, సోమి అప్పలరాజు, బొడ్డు సాయి, గండి అనిల్, దుంప సాయిరెడ్డి, చేట్ల శ్రీనివాసరెడ్డి, జీరు భరత్, ఊడికల శ్రీరామమూర్తి, గిడుతూరి వెంకటరావు, నీలాపు రామిరెడ్డి, శిరిగుడి వెంకటరావు, జల్లు తిరుపతిరావు, చేట్ల అప్పలసూరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

బ్యాంకు ఖాతాల్లో సామాజిక పింఛన్లు జమ

తగరపువలస : భీమిలి మండలంలోని 16 పంచాయతీలకు చెందిన మే, జూన్ నెలల సామాజిక పింఛన్లు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా డీబీటీ విధానం ద్వారా జమ చేయనున్నట్లు ఎంపీడీవో డాక్టర్ జానకి తెలిపారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలు, వీల్‌ఛైర్లు, కదలలేని స్థితిలో వున్న పింఛనుదారులకు మాత్రమే సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ నేరుగా ఇంటికి వచ్చి పింఛను అందిస్తారన్నారు. పింఛన్ల కోసం ఎవరూ సచివాలయాలకు రావద్దని ఆమె ఒక ప్రకటనలో కోరారు.

'దివీస్' చలివేంద్రాలు ప్రారంభం


సిటీనగర్‌లో మజ్జిగ పంపిణీ చేస్తున్న దివీస్ వెల్ఫేర్ ఆఫీసర్ విజయభాస్కరరావు


తగరపువలస: భీమిలి మండలం చిప్పాడ దివీస్ లేబొరేటరీ యాజమాన్యం తన సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం సిటీనగర్, మద్దిపేట, అవంతి కళాశాల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేశారు. తాగునీరు, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ చలివేంద్రాలను సంస్థ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం.విజయభాస్కరరావు ప్రారంభించారు. కార్యక్రమంలో సీఎస్ఆర్ మేనేజర్ డి.సురేష్‌కుమార్, ప్రతినిధులు ఎస్.శ్రీనివాసరావు, శేఖర్‌బాబు, నరసింహ, పైడినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పరదేశిపాలెంలో ఆక్రమణలకు అడ్డుకట్ట


గోతులు మూసివేయిస్తున్న రెవెన్యూ అధికారులు

కొమ్మాది: జీవీఎంసీ 4వ వార్డు కాపులుప్పాడ పరిధి పరదేశిపాలెంలో జరుగుతున్న ఆక్రమణలకు రెవెన్యూ అధికారులు అడ్డుకట్ట వేశారు. ఇక్కడ స్థానికులు కొందరు సర్వే నెంబరు 67 ప్రభుత్వ స్థలంలో అనుమతులు లేకుండా 8 ఫ్లాట్స్‌గా విభజించి నిర్మాణాలు చేపట్టేందుకు పునాదులు తవ్వారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు మంగళవారం జేసీబీతో పునాదులు తొలగించి మట్టితో మూసివేశారు. వీఆర్‌వో అప్పారావు, వీఆర్ఏ టి.సురేష్ పర్యవేక్షణలో ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనధికారికంగా ప్రభుత్వ స్థలాలను ఎవరు ఆక్రమించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ముగిసిన పైడితల్లమ్మ ఉత్సవాలు


ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన గొర్రుపోతు నమూనా

పద్మనాభం : మండలంలోని గంధవరంలో రెండు రోజుల నుంచి జరుగుతున్న పైడితల్లమ్మ ఉత్సవాలు మంగళవారంతో ఘనంగా ముగిశాయి. ముందుగా గ్రామం చుట్టూ సాయంత్రం పాలధార ఉత్సవం నిర్వహించారు. అనంతరం రాత్రి గొర్రుపోతు సంబరం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పైడితల్లమ్మ ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ


వేపాకుల అలంకరణలో సంతపేట కొత్తమ్మతల్లి


తులసిమాలలు, తామర పువ్వులు, మల్లెల అలంకరణలో రాస పోలమాంబ

తగరపువలస: జీవీఎంసీ ఒకటో వార్డు సంతపేట కొత్తమ్మతల్లిని మంగళవారం వేపాకులతో ప్రత్యేకంగా అలంకరించారు. రాయల్ రెడ్డీస్ యూత్ ఆధ్వర్యంలో చేపట్టిన అలంకరణను భీమిలి మండలం చిప్పాడకు చెందిన సాడి కుమార్, తాళ్లవలసకు చెందిన బోని ఈశ్వర్‌కుమార్, సంతపేటకు చెందిన దుంప శంకరరావు పూర్తి చేశారు. భక్తులకు బయ్యవరపు కల్యాణ్, మాల్యాద్రి, కిల్లాడ భరద్వాజరెడ్డి ప్రసాదం పంపిణీ చేశారు. భీమిలి మండలం మజ్జివలస రాస పోలమాంబ అమ్మవారిని తులసిమాలలు, తామర పువ్వులు, మల్లెలతో అలంకరించారు. ఈ అలంకరణకు పుట్రేవు సాయి కృష్ణ శర్మ, శ్రీనివాసశర్మ సహాయ సహకారాలు అందించారు. తుపాకుల అప్పలరాసయ్య, రాసమ్మ దంపతులు ప్రసాదం పంపిణీ చేశారు.

మందుబాబులపై కేసుల నమోదు


కార్‌షెడ్ కూడలిలో తనిఖీలు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

పీఎం పాలెం : మద్యం సేవించి వాహనం నడిపే వారు పోలీసుల నుంచి తప్పించుకోలేరని పీఎం పాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకటరావు అన్నారు. మంగళవారం కారుషెడ్ కూడలిలో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపినా, మద్యం సేవించి వాహనాలు నడిపినా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. తనిఖీల్లో ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలో అన్నివర్గాలకు మేలు


వైఎస్సార్ సీపీలో చేరిన జనసేన కార్యకర్తలతో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు


పార్టీలో చేరిన తెలికుల కులస్తుల పెద్దలతో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

భీమునిపట్నం : రాష్ట్రంలోని అన్ని కులాలు, వర్గాల ప్రజలకూ మేలు జరిగిందని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. ఐక్య తెలికుల సంఘ అధ్యక్షుడు అంబటి శంకరరావు ఆధ్వర్యంలో నాయకులు, కుల పెద్దలు స్థానిక క్యాంపు కార్యాలయంలో మంగళవారం వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో ప్రతి ఒక్కరికీ ఎంతో మేలు జరిగిందని, తద్వారా అందరూ ఎంతో ఆనందంగా వున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్నో విధాలుగా కుతంత్రాలు, కుట్రలు చేస్తున్నాయని... సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రజల్లో ఎంతో విశ్వాసం ఉందన్నారు. ఆయన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటారన్నారు. అందరికీ అందుబాటులో ఉండి, తాను ఎన్నో మంచి పనులు చేశానని, తనకు మరో అవకాశమివ్వాలని, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన, ఎమ్మెల్యే ముత్తంశెట్టి పనితీరు నచ్చి తాము వైఎస్సార్‌సీపీలో చేరామని, పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని తెలికుల సంఘ పెద్దలు తెలిపారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి పని చేయాలి

పోలింగ్ సమయం దగ్గరపడుతున్న తరుణంలో అందరూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రత్యేక శ్రద్ధతో పని చేయాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయం వద్ద యాతపేటకు చెందిన 20 మంది యువకులు జనసేన పార్టీ నుంచి చిల్ల హరి, గొలగాని సన్యాసిరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ముత్తంశెట్టి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేశారు. వారికి ముత్తంశెట్టి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీ అభ్యర్థి గంటా శ్రీనివాసరావు ఎవరికీ అందుబాటులో వుండరని, తాను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండడంతోపాటు సమస్యలు తెలుసుకుని పరిష్కరించానన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనలోనే పథకాలన్నీ కొనసాగుతాయన్నారు. అందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రచార పర్వం


కళానగర్ ఎన్నికల ప్రచారంలో పోతిన శ్రీనివాసరావు, చేకూరి రజని, పోతిన అచ్చియ్యపాత్రుడు, జగ్గుపిల్లి లక్ష్మి, గుజ్జారి యల్లయ్యమ్మ, తోట వరలక్ష్మి, తదితరులు


రెడ్డిపల్లిలో ప్రచారంలో సిరుగుడి ఆదినారాయణ, ఈశ్వరరావు, నాయకులు


ఎగువపేటలో ప్రచారంలో అల్లిపిల్లి నర్సింగరావు, కొండబాబు, తదితరులు


సామయ్యవలసలో ప్రచారం చేస్తున్న శ్రావణ్ కుమార్, నాయకులు


కృష్ణాపురంలో ప్రచారంలో అప్పలనాయుడు, నారాయణరావు, అప్పలరాజు, తదితరులు


ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కోరాడ లక్ష్మణరావు, నాయకులు

అభివృద్ధి చేసిన ముత్తంశెట్టిని ఆశీర్వదించండి

కార్పొరేటర్ ముత్తంశెట్టి ప్రియాంక

మధురవాడ: మాటలు చెప్పడం కాకుండా... అభివృద్ధి చేసి చూపించి ప్రజలను ఓట్లు అడుగుతున్నామని కార్పొరేటర్ డాక్టర్ ముత్తంశెట్టి ప్రియాంక అన్నారు. మాటలు చెప్పే వారికి... పనులు చేసి చూపించే వారికి మధ్య తేడా గమనించాలని ఆమె కోరారు. జీవీఎంసీ 6వ వార్డు కొమ్మాది మాస్టర్ ప్లాన్ రోడ్డులోని వసంత్ విహార్ అపార్ట్‌మెంట్ పరిసర ప్రాంతాల్లో వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉండిపోయిన భారీ కల్వర్టు, కాలువ నిర్మాణ పనులు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సహకారంతో సుమారు కోటి రూపాయాలు వెచ్చించి పూర్తి చేశామన్నారు. వార్డులో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి థీమ్ పార్కులు, అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. వైఎస్సార్‌సీపీ గెలిస్తే విశాఖ పరిపాలన రాజధాని అవుతుందని, తద్వారా మరింత అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. అందరూ ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావును, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వసంత్ విహార్ వాసులు వీవీఎస్ ప్రకాశ్, ఎ.రాంప్రసాద్, పీవీ రామశర్మ, సంతోష్‌కుమార్, వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు బొట్ట అప్పలరాజు, గాదే రోశిరెడ్డి, సియాద్రి కనకరాజు, పోతిన సూరిబాబు, పోతిన ప్రసాద్, సంజీవ్ యాదవ్, వరలక్ష్మి, వాంద్రాసి సూరి అప్పారావు, శివ, అవతార్‌సింగ్, తదితరులు పాల్గొన్నారు.


మహిళలకు కరపత్రం అందిస్తున్న ముత్తంశెట్టి ప్రియాంక, వైఎస్సార్‌సీపీ నాయకులు

సీఎం జగన్ పాలనలోనే అందరికీ సంక్షేమం

తాటిచెట్లపాలెం: రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కోరారు. జీవీఎంసీ 45వ వార్డ్ భీమిలి నియోజకవర్గం కొండవాలు ప్రాంతాల్లో కార్పొరేటర్ కంపా హనోకు ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సింగాలమ్మపురం, సింహగిరికాలనీ, గణేష్‌నగర్ కాలనీలో ప్రతీ ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలపై ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు. అనంతరం యాంకర్ శ్యామల మాట్లాడుతూ ఎవరెన్ని కుట్రలు పన్నినా ప్రజలందరూ జగన్‌మోహనరెడ్డి వైపు ఉన్నారని తెలిపారు. సీఎం జగన్‌ను ఎదుర్కోలేక గుంపులుగా వస్తున్నారన్నారు. ప్రజల గుండెల్లో జగన్ వున్నారని, క్షేత్ర స్థాయిలో ఆయనపై ప్రజలకున్న అభిమానమే వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపిస్తుందన్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం జీవీఎంసీ 14వ వార్డు పరిధి గణేష్‌నగర్‌లో కార్పొరేటర్ అనిల్‌కుమార్‌రాజుతో కలిసి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రచారం చేశారు. కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షుడు పైడి రమణ, వార్డు ఇన్‌చార్జి జక్కువ రాజగోపాల్ పట్నాయక్, కారుకొండ రాజు యాదవ్, లాలం శేఖర్, సింగంపల్లి రామారావు, ఎల్.రవిశంకర్, సబ్బవరపు సురేష్, బి.సుధ, సత్యానంద రెడ్డి, భాస్కర్ రెడ్డి, నూకరత్నం, శ్రీనివాస్, రమణమూర్తి, రమేష్, నాయుడు, మహేష్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

యథేచ్ఛగా టీడీపీ, జనసేన కోడ్ ఉల్లంఘన

మధురవాడ: టీడీపీ, జనసేన నాయకులు అడుగడుగునా యథేచ్ఛగా ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మారికవలస జంక్షన్, పరిసర ప్రాంతాల్లో జాతీయ రహదారిని అనుకుని దుకాణాలు, గొడౌన్లు, ప్రభుత్వ స్థలాల్లో టీడీపీ జెండాలు ఎగుర వేస్తున్నారు. కొమ్మాది మాస్టర్ ప్లాన్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న వెంచర్ వద్ద, ఎస్టీబీఎల్ థియేటర్, చంద్రంపాలెం పరిసర ప్రాంతాల్లో జనసేన జెండాలు బహిరంగ ప్రదేశాల్లో కట్టి ఉంచారు. వుడాకాలనీ – వాంబేకాలనీ రోడ్డులో ఉన్న ఓ ఆర్వో ప్లాంట్‌కి చెందిన వ్యాన్ మీద కూడా జనసేన జెండాలు కట్టి తిప్పుతున్నారు. ఇష్టానుసారంగా కోడ్ ఉల్లంఘిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.


మారికవలస జంక్షన్‌లో టీడీపీ జెండా

ఇంటింటా ఎన్నికల ప్రచారం


ప్రచారంలో నాగమణి, తదితరులు

తగరపువలస: భీమిలి అసెంబ్లీ ఇండిపెండెంట్ అభ్యర్థి నాగోతు నాగమణి మంగళవారం ఆనందపురం మండలంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని శొంఠ్యాం, గొంతినవానిపాలెం, దిబ్బమీద పాలెం, గండిగుండం గ్రామాల్లో పర్యటించి బకెట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

